# ఆశీలు మెట్టు

– ఎ.బి.సుందరరావు

కొక్కురోమని కోడి కూయడానికి 'వేగుచుక్క' పొడవనేలేదు. ఇంకా చాలా పొద్దుంది. కార్తీక మాసం చలికి కోకంతా కూడదీసుక్కొని, వడివడిగా అంగలేస్తోంది సూరమ్మ. నింగీ, నేలా అంతా చీకట్లో ఏకమై ఆధునిక చిత్రకారుడు గీసిన 'నిశీధి' బొమ్మలా కలగాపులగంగా, అగమ్యగోచరంగా వుంది.

ఊరకుక్కల అరుపులు గాని, దోమల రొద గాని, దారికడ్డాకూ తగిలే కుళ్ళుకాల్వలు కాని, దారికడ్డుగా పీచుకంపు కొడుతూ, జిగజిగ మెరిసే చేపల పొలుసు గాని ఆమెకేం పట్టినట్టు లేదు.

చీకట్లో నల్లగా, పేడకుప్పల్లా చిందరవందరగా, వరసా వాడీ లేకుండా వున్న గుడిసెలు అలవోకగా అంచనా మీద దాటుకుపోతోంది.

నోటితో అడ్డపొగ చుట్ట తీయకుండానే. ఒక పెణక ముందు ఆగి, గట్టిగా తూర్పార పెట్టడం మొదలెట్టింది గొంతెత్తి.

"ఒరే దొంగనాయాల్దానా! సత్తీ! ఇంకా వెగనే దేటే! ఫిన్నేనే! నీకేం సెవుడొచ్చిందా? మొగుణ్ణి సక్కగా పక్కలో ఒడేసుకొని ఎచ్చగా తొంగుంటే తెలివేటొత్తాది! నీ రంకు మొగుడు కూడెవడె డ్తాడే? నాను నీకేటి సెప్పేను? నువ్వేటి సేసావు? వేరకపోయి ఒచ్చినాను: 'పోనీలే పాపం!' అని ఈ తలికే ధారగంగమ్మ గుడి దాటిపోదును. బేగి పారొత్తావా? నాను లగెత్తనా?"

సూరమ్మ గొంతుక్కి జడిసి కోడి కొక్కురో మంటూ కుయ్యడం, బితుకు బితుగ్గా తుమ్మలు చాటు చేసుకొని 'సూరీదు' పొడవడం, గుడిసె తలుపు కిర్రున తెరుచుకోవడం, గూటిలో బుడ్డి దీపం ఒత్తి పెద్దది కావడం, తాళి కళ్ళనద్దుకుంటూ సత్తి బయటపడడం వెంటవెంటనే జరిగిపోయాయి.

సత్తి పెణకలో దోపిన కత్తి బయటికి లాగా, బొడ్డున దోపుకొని, కోక సరిచేసుకొని 'పదత్తా!' అంది గాభరాగా.

"ఆ! ఏటే ఆ వోలకం? పెల్లికెదుతున్నామా? పేరంటానికెదుతున్నామా? ఏటే అలా పారొచ్చేత్తన్నావు? గెంజి నీల్లట్టుకోలేదా? కోసుదు దూరం నడవాలి. కొండెక్కాలా! అడవి సేరాల! కట్టెలు కొట్టాల! సాయంకాలం దీపాలెట్టే ఏలకి తిరిగిరా వాల! పస్తులుంటావేటే! అక్కడ నీ మొగుడెవడు గెంజి మెత్తుకులు అట్టుగొస్తాడు? ఏటి సోద్యం?" అంది కేకలు, ఆశ్చర్యం, విసుగూ మిళితం చేస్తూ.

"పదత్తా! నీకు తెల్దేటి? మామూలే కదా! రేతిరి బాగా పొద్దోయింతర్వాత వూటుగా తాగి ఒచ్చి వాడు పచ్చినోదు: ఆకలంటే కూడెట్టేను. ఆడికి సాక్కనేదు. దాకలో మెతుకుల్తో నేలనేసి కొట్టేండు. మక్కెలిరగదన్నేడు. డొక్కలో ముదుకులెట్టి ఉసూరుమని తొంగుదున్నాను".

పెద్దగా అంగలేస్తూ సాగిపోతున్న సూరమ్మ వెస కాల పరుగు నడకతో అనుసరిస్తూ, తన కష్టం చెప్తకుంటోంది సత్తి.

"నీకంతే కావాల! కత్తికీ సిగ్గునేదు, కొయ్యకూరకీ సిగ్గునేదు. నేనెన్నిసార్లు సెప్పినాను? ఆలకించావా నా మాట? "ఆడికి ష్మరి బుద్ధి రాదు. పాడయిపోనాదు. ఆడిని 'ఒగ్గేయవే' అని సిలక్కి సెప్పినట్టు సెప్పేను. అంతే నీ ఖరమ! నీ నొసటనెలా రాసుంటే అలా జరుగుద్ది. అవబగించు..పద..పద.. టయిమయిపోనాది!" సూరమ్మ వడి పెంచింది వడకలో.

సూరమ్మ కులపెద్ద. ఆ వంద గుడిసెల్లో మంచొచ్చినా, చెడొచ్చినా, పెళ్ళన్నా, విడాకులన్నా, తగవులన్నా, ధర్మాలన్నా అంతా సూరమ్మ పరంగానే జరగాలి. ఎంత అనుభవం లేకపోతే పదఆలుగు మనువుల్ని చూస్తుంది? అందుకనే ఆ పెద్దరికం ఆమెకిచ్చారు. ఆ గ్రామం మండలం మ్యాపులోనే కనపడదు. అందుందో లేదో కూడా సర్కారుకి తెలియదు. వాళ్ళ ఓట్లు ఎవరేస్తారో కూడా వాళ్ళకి తెలియదు. వాళ్ళకి తెల్సిందల్లా 'ధారగంగమ్మ' లోయలో కట్టెలు కొట్టి, మోపులు కట్టి రెండు కోసుల దూరంలో వున్న పంచాయితీ వూర్లో అమ్ముకోవడం, ఆ వచ్చిన డబ్బుల్తో వెచ్చాలు కొనుక్కోవడం, ఆపూట గడపడం అంతే తెలుసు. ఇంకా చెప్పాలంటే సారా దుకాణం ఎక్కడుందో కూడా స్పష్టంగా తెలుసు వాళ్ళకి.

భళ్ళున తెల్లవారేసరికి 'ఏడు పాకుల కొండ' దగ్గర వున్న ఊడలమర్రి ధరికి చేరేరు ఇద్దరూ. ఊడల మర్రిచెట్టు కొమ్మలకి గబ్బిలాల్లా వేలాడుతున్నాయి చలిది ఉట్టిలు.

"అయ్ బాబో! ఎంత ఆలిస్యం అయిపోనాది! మనోళ్ళంతా మనకంటే ముంగలే పారొచ్చేసినారు 'ఉట్టెలు' సూడవేదేటి?, నీవల్లే యింత ఆలిస్యం అయిపోనాది" అంటూ విసుక్కుంది సూరమ్మ.

సత్తి కిక్కురుమనలేదు. ఇద్దరూ ధారగంగమ్మ లోయలోకి దిగేరు. శివరాత్రికి తప్పించి జనం అటురారు. లోయలో, గంగమ్మ ధారలో తాన మాడతారు. అంతే!మళ్ళీ ఏడాది వరకూ ఆ చాయలకు రారు. వేసవిలో పట్టపగలు, కూడా అడవి పందులూ, అడపాదడపా ఏ చిట్టడో దాహం తీర్చుకోవడానికి వస్తాయి. గుంపులు గుంపులుగా వెల్యాల్సిందే కాని, ఒకరిద్దరూ రావడానికి భయపడతారు. వెయ్యి అడుగుల లోతు లోయ! చెట్లు గుబుర్లుగా పెరిగి,సూర్యరశ్మి కూడా సోకదు. టైమెంతయిందీ తెలియదు. వాతావరణం భయంకరంగా, నిశ్శబ్దంగా, చల్లగా, తేమగా వుంది.

ఇద్దరూ వెదుర్లు నరకడంలో నిమగ్నమయ్యారు. ఆ పని సత్తికి ఇదే మొదటిసారి. ఇంతకు ముందెప్పుడూ రాలేదు అక్కడికి. పూట గడవడం మరీ ఇబ్బందిగా వుందని, తన గోడు సూరమ్మత్తతో చెప్తకుంది. ఆమె ఈ సలహా ఇచ్చింది. 'కొత్త దాసరి పొద్దెరగదని' తలకి మించిన బరువు వెదుర్లు కొట్టి మోపు కట్టింది. ఇద్దరూ గంగమ్మ ధార దగ్గర ఒళ్ళు కడుక్కొని ఊడలమర్రి దగ్గరకు మోపుల్తో వచ్చారు. ఆసరికే మిగతా ఉట్టెలన్నీ వెళ్ళిపోయాయి. అందరూ వెళ్ళిపోయారనుకుంది సూరమ్మ. ఉట్టి దించి, వున్న కాడికేదో సర్దుకు

తిన్నారు. అప్పటికే సూర్యాస్తమయం అవడానికి ఇంకి ఝాము పొద్దుంది. మోపులెత్తుకుని తిరుగుప్రయాణం మొదలెట్టారు.

గడబల్ల గ్రామం దాటి, ఆశీలుమెట్టు దగ్గరకు వచ్చారు. అది దాటొస్తే 'బతుకుజీవుడా!' అని గుండెల్లో గుబులు తగ్గుతుంది. కట్టెలు కొట్టుకున్న వాళ్ళు ఆశీలు 'చీటీ' డబ్బులు కట్టాలి. అలా కట్టకపోతే మోపులు అక్కడే పడేసి పోవాల్సిందే!

అనుకున్నంతా అయింది! చెట్టుచాటునుంచి హటాత్తుగా వాళ్ళముందు ప్రత్యక్షమయ్యాడు 'ఖాకీ' నిక్కరు, ఎర్ర చొక్కా, బోరకడుపు, కోర మీసాల్తో వెకిలిగా నవ్వుతూ యమకింకరుడులా ఫారెస్టు ఏజెంటు.

సూరమ్మ "దండాలు బాబయ్యా!" అంది. సూరమ్మ వెకాల సత్తి నక్కుతూ బితుగ్గా చూస్తోంది.

"ఇయ్యాలదీ, రేపటిదీ కలిపి రేపు కోసుకోండయ్యా? మాకాడ ఏ డబ్బుల్లేవు" అంటూ నసిగింది సూరమ్మ.

ఖాకీనిక్కరుకి ఇదేం పట్టినట్టు లేదు. సత్తివేపు వోరగా, ఆకలిగా, కసిగా చూస్తున్నాడు.

సూరమ్మకర్థం అయింది. "అదొటిటి ఎర్రిబాగుల్ది బాబయ్యా! ఏటీ తెలవదు. కొత్తగా వొచ్చింది ఇయ్యాలే!" అంది అర్థం అయినట్టుగా సూరమ్మ.

"ఏటీ డబ్బుల్లేవా?. సర్కారోల్ల సొమ్ము అప్పనంగా ఒడేసుకోవడానికి వొచ్చనారా? వాకయన్నీ తెల్దు. సీటీ కట్టు ముంగల!" అన్నాడు నిక్కచ్చిగా ఖాకచనిక్కరు వాడు.

"బాబ్బాబు! నాయన్నాయన! నచ్చి నీకడువున వుడతా గానీ, ఆ పాలికి ఒగ్గేయ్ బాబు!" అంటూ ప్రాధేయపడింది సూరమ్మ.

ఏకళనున్నాడో కాని సూరమ్మని పక్కకి పిలిచాడు. సత్తికిదేం బోధపడలేదు. 'ఆల్లేదో మాటాడుకుంటున్నారనుకుంది సత్తి.


"జాగ్త బాబు! కొత్త! అదొప్పకుంటే వాకేల? పల్లకూరుకుంటాను" ముసిముసిగా నవ్వుతూ సత్తి వేపు వచ్చింది సూరమ్మ.

ఖాకీ చొక్కా వస్తూనే సత్తి భుజమ్మీద చెయ్యేసాడు. తలమీద మోపు బరువు!

"నాను మరిసిపోనానే! నీతో సెప్పదామనుకుంటూనే. 'ఆశీలు డబ్బులు' కట్టాలి! 'బాబు' ఒప్పకోడు కట్టకపోతే ఆడు సెప్పినట్టు వినాల. టయిమయిపోయింది. బేగి పోదారి" అంటూ మోపు దించుకుని, అడ్డపాగ పెట్టి మరో దిక్కుకి తిరిగి కూలబడింది సూరమ్మ.

సత్తి బక్క చచ్చినట్టయింది. సూరమ్మ ఆసరా సూసుకునే యీడు ఇంత ధైర్యంగా నా భుజమ్మీద సెయ్యేసినోడు. వుత్తడు ఎలాగ?'

"పద షెడ్డులోనికి! తొందరగా తోలేస్తాలే!" అని ఖాకీ నిక్కరు భరోసాగా అన్నాడు అప్పడే సత్తి



తనపరం అయిపోయినట్టుగా.

'తను ఇన్నాళ్ళూ ఆనోటా ఈనోటా ఇన్నది నిజవేనన్నమాట! ఏరోజు ఆశీలు కట్టకపోతే ఆరోజు ఆడది యీడిపరం కావాలిసిందే. అది అతి మామూలు ఇసయం. తన గూడెం అంతా సేత్తన్నపనే. ఇప్పుడు తన వొంతొచ్చింది.

సూరమ్మ తనకేం పట్టనట్టు అడ్డపొగ పీలుస్తోంది స్థిమితంగా కూర్చుని, అదేవంత ముఖ్యమైన విషయం కానట్టుగా.

ఖాకీసిక్కురు సత్తని తొందర చేస్తున్నాడు. అది ఒప్పుకోవడంలేదు. ఖాకీలో కసి ఎక్కువయింది, తయాయించుకోలేకపోతున్నాడు. మాంచి వయసులో వుంది సత్తి. అది ఒప్పుకుంటే ఆవాలపేంటి రోజూ ఉచితంగా కట్టెలు కొట్టుకోనిస్తానంటున్నాడు.

మరింత దగ్గరగా జరిగి సత్తి మొహంలోకి మొహం పెట్టాడు. అది బొహం పక్కకి తిప్పుకుంది అసహ్యంగా.

"సూడూ! నామాటినుకుంటవా సరి! లేకపోతే కర్రల మోపు ఒగ్గేయాలి! పచ్చి వెదురు కొట్టినందుకు నిన్ను తీసుకెళ్ళి పోలీసోల్లకి అప్పజెప్పాలి. మరి నీ ఇష్టం!" అన్నాడు ఖాకీ.

"నన్నొగ్గేయి బాబూ! నీకు పున్నెం వుంటాది! రెండు కోసుకు నడిసి పగలల్లా తిండి, తిప్పలూ మాని కట్టెలు కొట్టి అయి తీసికెల్లి అమ్ముకుంటే



## అపజయాల అక్షయ్!

అక్షయ్ కుమార్‌ని పాపం ఇంకా అపజయాలు వెన్నాడుతూనే వున్నాయి. 'అంగారే', 'బరూద్' సినిమాలు వరుసగా ఫ్లాప్ కావడంతో అతడు నిరాశతో వున్నాడు. బరూద్' చిత్రానికి ఓపెనింగ్స్ బాగున్నా ఆడియన్స్‌ని అంతగా ఆకట్టుకోలేక పోయింది.

ఇంత కట్టానికి ఏం డబ్బులొత్తాయి? అయినా కడుపు కక్కుర్తి తప్పలేదు. నువ్వు సెప్పినట్టు ఇనుకుంటే ఇంత దూరం రావడం దేనికి? మా గడపలోనే దుకానం ఎడుదుడను! నన్నొగ్గేయి బాబూ!" అని ప్రాధేయపడుతోంది సత్తి.

"సూరమ్మా! దీనికి తిక్కలావుగా వుంది దీని గీర ఒదిలిచ్చేదా?" అన్నాడు ఖాకీ.

"ఏటే సత్తీ! ఓ రెండు ధనాలకి ఇంత గోలేటే తొరగాతెవులు!" అంది సూరమ్మ.

ఖాకీకి మరికాస్త ధైర్యం వచ్చింది. సత్తి రవికలోకి చెయ్యి పోనిచ్చి "పద..పచ్చి ఎదురు..సానా పెద్ద కేసవుతాది!" అంటూ సత్తి తలమీద మోపుని కిందికి తోశాడు.

మోపు దబ్బున పడి కట్టు విడిపోయింది.

"అమ్మో!" అంటూ ఖాకీ కిందపడి ఉంగలు చుట్టుకుపోతున్నాడు.

"అయ్ బాబో!" అని అరుస్తున్నాడు.

సూరమ్మ దిగ్గున లేచి సత్తివేపొచ్చింది.

"ఏటయినాదే? ఏటయిందేటి?" అంటూ అరిచింది.

సత్తి బిత్తరపోయి, భయంగా చిందర వందరగా పడున్న పచ్చి వెదుర్లని గుడ్లప్పగించి చూస్తోంది.

సన్నగా, ఆకుపచ్చగా, మెలికల్లు తిరుగుతున్న పాము పచ్చివెదురు బొంగులోకి జారుకుంటోంది.

"ఏటో! పచ్చి ఎదురుతోపాటు 'పసరి పాముని' కూడా వెలావు కట్టినావేటో-సూసుకోవా? అదే పొడిచేసి వుంటాది. బాబు నురగలు కక్కుతున్నాడు. ఓరి దేవుడా! నానిప్పుడేటి సేసేది? లగెత్తు! బేగి లగెత్తు! కొంప మునిగిపోవాది. న్నానేటి సేతున్రో దేవుడా!" అంటూ సత్తని బిరబిరా లాక్కుపోయింది వెనుదిరిగయినా చూడకుండా! సూరమ్మ 'ధార గంగమ్మ' గుడి దగ్గర దండాలెట్టుకుంటూ.

## మిడిసి 'పడ్డాడు' పాపం!

ఇతగాడి పేరు జాస్ అరోరా. దేవానంద్ నిర్మించిన 'మైనె సోలా బరస్‌కి' చిత్రంలో హీరో. ఆ సినిమా ప్రీమియర్ షో ఇటీవల లండన్‌లో నిర్వహించిన సందర్భంగా నిర్వాహకులను నానా ఏడ్పు ఏడ్పించాడట. సతీసమేతంగా దిగిన ఇతనికి హోటల్‌లో 'సకల సౌకర్యాలూ కల్పించారట! అయినా తృప్తిపడని జాస్ అరోరా 'కట్! నా జేబు-ఖర్చులకి వేయి పౌండ్లు కావాలి. ఇస్తారో? వస్తారో మీ ఇష్టం! అని తెగేసి చెప్పాడట. మీరు కనుక నేనడిగిన డబ్బు ఇవ్వకపోయారో జాగ్రత్త! మీ ప్రీమియర్ షోకి నేను రాను పోండి! అని బెదిరించాడంట. దాంతో వారికి ఒళ్ళు మండి "ఏంటోయ్! అసలు నీ లెవెలేంటి? పోతేపో! నీవు రాకపోయినా ఫర్వాలేదు. మాకు నీవక్కరలేదు. ఏంచేసుకుంటావో పో! అని ఘాటుగా సమాధానం చెప్పాడట. అలాంటి సమాధానం వస్తుందని ఊహించని జాస్ అరోరాకి బి.పి. పెరిగిపోయినా అనువుగాని చోట అధికుణ్ణి అంటే తంటాలు వస్తాయని తెలిసి నోరు మూసుకున్నాడట. దేవానంద్‌కి ఈ విషయం తెలిసి మండిపడ్డాడట! అతడు మా బృందంలో ఒకడిగా వచ్చాడు తప్ప అంత కొమ్ములెప్పుడొచ్చాయి? అప్పుడే అంత పెద్ద హీరో అయిపోయాననుకుంటున్నాడా? అని ఆగ్రహంగా అన్నాడు. అయినా అతడింకా పరిణతి సాధించాల్సి వుందని దేవానంద్ వివరణ ఇచ్చుకున్నాడు.

## బాయ్‌ఫ్రెండ్‌గా బయటివాడే బెటర్!



"మీరు ఎన్నయినా చెప్పండి బాయ్ ఫ్రెండ్స్ అనేవాళ్ళు సినిమా ఇండస్ట్రీ వాళ్ళయితే అంత బావుండదు" అంటోంది నూతన హీరోయిన్ నమ్రతా శిరోద్కర్. ఖర్మగాలి ఇండస్ట్రీ వాడే దొరికాడనుకోండి! ఇక చూడండి! ఇక అంటగట్టడాలు, 'జంట'కట్టడాలు, విడగొట్టడాలు అన్నీ మనోళ్ళే చేసేస్తారు. అందుకే బాయ్‌ఫ్రెండ్ బయటివాడైతేనే మంచిది అని సందేశమిస్తోంది నమ్రత. 'నా బాయ్ ఫ్రెండ్ దీపక్ శెట్టి బయటివాడు కావడం నా అదృష్టం' అంది గర్వంగా. అసలు ఇండస్ట్రీలోనివారే తారామణుల బాయ్‌ఫ్రెండ్స్‌గా వుండాలనే వాదన బుద్దిలేని వాదన! ఇండస్ట్రీలోని వారే దొరికారనుకోండి! కొందరు తారలు తమ మాజీ బాయ్ ఫ్రెండ్స్‌తో సినిమాల్లో నటించడానికి ఒప్పుకోరు. దాంతో నిర్మాతలు ఇరుకున పడతారు. అందుకే నేను చెప్పింది బావుంది కదూ! అంటోందీ విడ. అన్నట్టు దీపక్, నమ్రతాల వ్యవహారం తొమ్మిదేళ్ళుగా నడుస్తోంది. అతగాడు అమెరికాలో చదువు వెలగబెడుతున్నాడు. అప్పుడప్పుడు వచ్చి చూసి వెడుతుంటాడు.